

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం, 27 ఏప్రిల్, 2026 పేజీలు 8:

## సినీ నటుడు మురళీధర్ గౌడ్ కి ఆత్మీయ ఆహ్వానం



విజన్ ఆంధ్ర హుజురాబాద్

హుజురాబాద్ పరిసర ప్రాంతమైన మాణిక్యాపూర్ గ్రామంలో ఒక షూటింగ్ సందర్భంగా వచ్చిన మురళీధర్ గౌడ్ని హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, కథా నాటక రచయిత రావుల పుల్లా చారి తమ ఇంటికి స్నేహపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హుజు రాబాద్ కు చెందిన కవి, రచయిత, యుట్యూబర్ , పారిశ్రామికవేత్త మంచికట్ల భాస్కర్ మురళీధర్ గౌడ్ ను ఆత్మీయంగా కలిసి బోకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణా నుండి మంచి మంచి నటులు ఇంకా రావాలని, ప్రతిభ ఉండి కష్టపడే వారికి అనేక అవకాశాలు ఇదివరకు కంటే ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని మురళీధర్ గౌడ్ చెప్పారు. తెలంగాణా ప్రాంతం నుండి వచ్చిన మురళీధర్ గౌడ్ మంచి సక్సెస్ తో ముందుకు పోతున్నందుకు మంచికట్ల భాస్కర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన రచ్చబండ నాటకంలో మురళీధర్ గౌడ్ నటించారని, ఆ నాటకం హుజురాబాద్ లో కూడా ప్రదర్శించడం జరిగిందని ఆనాటి విషయాలు రావుల పుల్లాచారి గుర్తు చేస్తూ తన "వీలునామా "అనే కొత్త నాటక సంకలనం త్వరలో ఆవిష్కరణ చేయబోతున్నాని చెప్పారు. చాలా రోజుల తర్వాత హుజురాబాద్ కు రావడం ఆనందంగా ఉందని మురళీధర్ గౌడ్ తన సంతోషాన్ని వ్యక్త పరిచారు

## స్వీయ గణనకు జిల్లా కలెక్టర్ శ్రీకారం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 26

జనాభా గణానలో భాగంగా స్వీయ గణనకు జిల్లాలో కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదివారం శ్రీకారం చుట్టారు. కలెక్టర్ స్వయంగా తన వివరాల న వా ా ద ం చేసుకొని స్వీయ గణనప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జనాభా గణన ఒక జాతీయ కీలక కార్యక్రమం అని పేర్కొన్నారు. ఇది దేశంలోని జనాభా వారి సామాజిక ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందించడంతోపాటు సమర్ధవంతమైన ప్రణాళిక సుపరిపాలన వనరుల సమాన పంపిణీకి పునాదిగా నిలుస్తుందన్నారు. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఖచ్చితమైన సమాచారం అందించి జనాభా గణన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కలెక్టర్ తో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి తమ వివరాలు నమోదు చేసుకున్నారు




## ప్రజాసేవ కోసమే రాజకీయ ఆరంగ్రేటం

**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూరు, విజన్ ఆంధ్ర

4లో



రూ. 22.12 లక్షల నిధులదుర్వినియోగంలో ...

# అధికారుల చేతివాటం

- నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ క్రీడ ప్రాంగణాల ఏర్పాటు
- సొమ్ము ప్రభుత్వానిది... సోకేమో ప్రైవేట్ స్కూళ్లకు
- రూ. 22.12 లక్షల నిధుల దుర్వినియోగంలో అధికారుల చేతివాటం
- కాంట్రాక్టర్ తో కుమ్మక్కు చేతులు మారిన లక్షల రూపాయలు
- అడిషనల్ కలెక్టర్ మౌఖిక ఆదేశాలతో చేశామని చెబుతున్న అధికారులు -
- పట్టించుకోని ప్రస్తుత మున్సిపల్ డీఈ
- పాత్రికేయులకు సమాధానం చెప్పకుండా దాటవేసే ప్రయత్నం

**మెట్పల్లి ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):**

జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్ పల్లి మున్సిపల్ లో 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడ ప్రాంగణాల విష యంలో తీవ్ర అవకతవకలు వెలుగు చూస్తు న్నాయి. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాల్సిన క్రీడా ప్రాంగణాలను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల ప్రాంగణాల్లో ఏర్పాటు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం విడుదలైన నిధులు కొందరి ప్రయోజనాలకు మళ్లించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రూ. 22.12 లక్షల నిధుల దుర్వినియోగంలో అధికారుల చేతివాటం...**

తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రభుత్వం విడుదల చేసిన రూ. 22.12 లక్షల నిధులను సరైన విధంగా వినియోగించకుండా, కాగితాలపైనే పనులు పూర్తి చేసినట్లు చూపించి బిల్లులు క్లియర్ చేసినట్లు సమాచారం. పనులు పూర్తిస్థాయిలో జరగకపోయినా, రికార్డుల్లో మాత్రం అన్ని పనులు ముగిసినట్లు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అప్పటి మున్సిపల్ అధికారులు కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కాంట్రాక్టర్తో కుమ్మక్కు... చేతులు మారిన లక్షల రూపాయలు...**

పనులు అప్పగించిన కాంట్రాక్టర్తో కొందరు అధికారులు కుమ్మక్కై భారీగా కమిషన్లు తీసుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టెండర్ ప్రక్రియలో పారదర్శకత పాటించకపోవడం, అంచనాలకు మించి బిల్లులు వేయించడం, నాసిరకం సామగ్రితో పనులు నిర్వహించడం వంటి అంశాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. లక్షల రూపాయలు చేతులు మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అడిషనల్ కలెక్టర్ మౌఖిక ఆదేశాల పేరుతో తప్పించుకునే యత్నం...**

ఈ విషయమై ప్రశ్నిస్తే, అప్పటి

4లో



## కొండగట్టు అంజన్న సేవలో హన్మకొండ దంపతులు నిత్యాన్నదానానికి లక్ష విరాళం

మల్యాల, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారం కొండగట్టు అంజన్న క్షేత్రంలో భక్తుల సేవా దృక్పథం చాటుకున్నారు. హన్మకొండకు చెందిన కె. విక్రమ్ కుమార్ - కీర్తన దంపతులు స్వామివారిపై ఉన్న భక్తితో ఉదారతను చాటారు.ఆలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన పథకానికి తమ వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ నగదును ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరిహర్నాథ్‌కి అందజేసి, దానికి సంబంధించిన రశీదును స్వీకరించారు.విరాళం అందజేసిన అనంతరం దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి వేద మంత్రాలతో వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యనారాయణకు కీలక పదవి-



**కిష్టంపేటలో సంబరాల సందడి**

వీణవంక: ఏప్రిల్ 26, విజన్ ఆంధ్ర

వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన వావిలాల సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన సత్యనారాయణ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామంలో సంబరాలు వెల్లివిరిశాయి. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు టపాసులు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శాలువాతో సత్యనారాయణను సత్కరించి అభినందనలు తెలిపారు.మండల నాయకులు మాట్లాడుతూ, సత్యనారాయణ నియామకం పార్టీకి మరింత బలాన్నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కో-ఆప్షన్ దరఖాస్తుల పరిశీలన పూర్తి:

వేములవాడ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)



వేములవాడ పురపాలక సంఘ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. ఈ ప్రక్రియకు సంబంధించి మునిసిపల్ కమిషనర్ వివరాలను వెల్లడించారు. మొత్తం 22 దరఖాస్తులు రాగా, వాటిలో జనరల్ విభాగం నుండి 12, మైనారిటీ విభాగం నుండి 10 దరఖాస్తులు అందాయి. వీటిని నిశితంగా పరిశీలించిన అధికారులు జనరల్ విభాగంలో 6 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించి, మరో 6 దరఖాస్తులను తిరస్కరించారు. అర్హత సాధించిన జనరల్ అభ్యర్థులలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. అలాగే మైనారిటీ విభాగంలో అందిన 10 దరఖాస్తులలో 8 అర్హత సాధించగా, రెండింటిని రిజెక్ట్ చేయడం జరిగింది. అర్హత పొందిన వారిలో ఇద్దరు మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారు. మొత్తం మీద 14 మంది అభ్యర్థులు అర్హులుగా తేలినట్లు మునిసిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు

# రామగుండంలో స్వీయ గణనకు శ్రీకారం

**ప్రజలందరూ నమోదు కావాలి: మేయర్**



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)

రామగుండం నగరంలో జనాభా లెక్కల స్వీయ గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతూ మేయర్ మహంకాళి స్వామి ప్రజలకు ముఖ్య పిలుపునిచ్చారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సెన్సస్ విభాగం జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజుతో కలిసి స్వీయ గణనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మేయర్, రామగుండంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్థానికంగానే నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చే పదేళ్ల అభివృద్ధి ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, సంక్షేమ పథకాలు అన్నీ జనాభా లెక్కల ఆధారంగానే అమలు అవుతాయని ఆయన స్పష్టం చేశారు. స్వీయ గణన ద్వారా సమయం ఆదా అవడమే కాకుండా ఖచ్చితమైన సమాచారం నమోదు అవుతుందని తెలిపారు. నగరవ్యాప్తంగా ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. సుబ్బరాజు మాట్లాడుతూ, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆధార్ ఎక్కడ ఉన్నా, ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతంలోనే నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ స్వీయ గణన అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఎన్యూమరేటర్‌కు ఐడి నంబర్ ఇవ్వడం ద్వారా ధృవీకరణ జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10, 2026 వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో స్వీయ గణన పోస్టర్‌ను మేయర్ ఆవిష్కరించగా, అధికారులు ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా విధానం వివరించారు. కార్పొరేటర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జనాభా గణన--2026-27లో ప్రజలు చురుకుగా పాల్గొనాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)

జనాభా గణన--2026-27లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు సూచించారు.. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనాభా గణన--2026-27 కార్యక్రమన్నీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 2011 తర్వాత మళ్లీ 2026లో జనాభా గణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్"ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల గణన మరియు కుటుంబాల వివరాలను సేకరిస్తారని తెలిపారు. గణనలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని, ఇందులో వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, నివాస పరిస్థితులు, కుల వివరాలు వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఆర్టీఐ చట్టం కింద కూడా ఈ వివరాలు వెల్లడించబడవని స్పష్టం చేశారు. ప్రతి 800 జనాభాకు లేదా 200 నుండి 250 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ నియమించబడతారని వివరించారు...నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాల్లో ఈ గణాంకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.అదనంగా, కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో పాటు 34వ ప్రశ్నగా బీసీల (దీజ) గణనను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని, కేంద్రం కూడా బీసీల లెక్కలు సేకరిస్తే ఆ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు...వేములవాడ నియోజకవర్గ ప్రజలందరూ జనాభా గణన కార్యక్రమంలో పాల్గొని, ఎన్యుమరేటర్లకు సరైన వివరాలు అందించి సహకరించాలని కోరారు

# మునిసిపల్ కో అప్షన్ సభ్యురాలుగా దరఖాస్తు చేసుకున్న తోట లహరి



వేములవాడ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)

గత కొన్ని సంవత్సరాలనుండి సమాజ సేవే లక్ష్యంగా పని చేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన తోట లహరి తాను చేసిన సేవలను గుర్తించి వేములవాడ పట్టణంలో అన్నదాన కార్యక్రమం మరియు పట్టణంలో దురదృష్ట వాసత్తు ఎవరైనా మరణిస్తే వారికీ సంబంధిత వెక్తులు సమాచారం అందివ్వగానే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం అందించడం లాంటి కార్యక్రమాలు మరియు పట్టణంలో పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పెన్నులు అందించడం లాంటి కార్యక్రమాలు మరియు ఒక మహిళ గ్రూపుకీ లీడర్ గా సభ్యురాలుగా గత పదిహేను సంవత్సరాలనుండి చేసిన అనుభవం మరియు పర్యావరణ రక్షణ కోసం తమ వంతుగా మొక్కలు నాటడం డ్రైనేజీ క్లినింగ్ రోడ్లపై చెత్త తీపించే విషయాల్లో ఎప్పటికప్పుడు మునిసిపల్ సిబ్బందితో మాట్లాడి క్లీన్ అండ్ గ్రీన్ గా వేములవాడ పట్టణాన్ని ఉంచే విదంగా కృషి చేయడం లాంటి మరియు పట్టణ ప్రణాళికలో మరెన్నో సమస్యల పట్ల అవగానా ఉన్న ఆమె ఈ పదవికి అర్హురాలని ఈ పదవి తోట లహరికె దక్కాలని వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖులు ప్రజలు కోరుకుంటున్నారు, అలాగే గత కొన్ని సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీకి విధేయురాలిగా మరియు పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పార్టీ అధికారంలోకి రాకముందు నుండి కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ధర్నాలలోనూ దీక్షలలోనూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార సభల్లోను చురుగ్గా పాల్గొని మహిళలను చైతన్య వాంతులను చేసిన అనుభవంతో మరియు అధికారంలోకి రాకముందు ఉన్న ముఖ్య కార్యకర్తల్లో తాను ఒకతై ప్రతి ప్రోగ్రాం లోనూ పాల్గొన్న సందర్భాలు ఉన్నాయి. పై విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈ పదవికి అన్ని విధాలా అరహతాలున్న తోట లహరికి ఈ పదవి వచ్చేనా లేక గతంలో చేసిన సేవలన్నింటిని మరిచేన ....?

# రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ జాతర

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో బిఆర్ఎస్ ఘరానా మోసం...**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కోనరావుపేట ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):
రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ జాతర సాగుతుందని వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ జాతర సాగుతుందని అన్నారు గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఘరానా మోసానికి పాల్పడ్డారని అన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ జిల్లా కార్యదర్శిలు షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ మానుక సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వాల్యా నాయక్ నాయకులు బండ నర్సయ్య,కర్రోళ్ళ భాస్కర్,సదానందం,పెంతల శ్రీనివాస్, కోల శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్,దర్ర రవి, కర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

**వీర బ్రహ్మేంద్ర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్**

మర్తనపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు

# జీడికే 11వ ఇంక్లైన్‌లో కార్మికుల గోడు

**మౌలిక సదుపాయాల లోపంపై ఏఐటియుసి ఆగ్రహం**
**గాలి, నీరు, వెలుతురు కొరతపై మేనేజర్‌తో చర్చ**
**మూడో చైర్ లిఫ్ట్ తక్షణ ప్రారంభానికి డిమాండ్**



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)
జిడికె 11వ ఇంక్లైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు గని మేనేజర్‌ను కోరారు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని ఈ గనిలో గాలి, నీరు, వెలుతురు సరిగా లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ మెరుగైన గాలి సరఫరా లేకుండానే విధులు నిర్వహించమని ఒత్తిడి చేయడం సరైంది కాదని అన్నారు. ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లో గాలి, నీరు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, మూడో చైర్ లిఫ్ట్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విధులకు వెళుతున్న కార్మికులకు చైర్ కార్లు తగినన్ని లేవని, వాటి సంఖ్య పెంచాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు అవసరమైన పనిముట్లు పూర్తిగా అందించడం లేదని, వాటిని సమృద్ధిగా సరఫరా చేయాలని సూచించారు. గని పరిస్థితులు మెరుగుపర్చకపోతే కార్మికుల భద్రతకు ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలపై మేనేజర్‌తో చర్చించామని, త్వరితగతిన పరిష్కారం కావాలని కోరామని తెలిపారు. స్పందించిన గని మేనేజర్ వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి జీఎం కమిటీ సభ్యులు సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్‌తో పాటు మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఇటిక్యాలలో హిందూ సమ్మేళన కమిటీ ఏర్పాటు

**అధ్యక్షుడిగా బద్దం మహేందర్ రెడ్డి,**
**ప్రధాన కార్యదర్శిగా బయ్యని అంజి ఎంపిక**



రాయికల్, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):
మండలంలోని ఇటిక్యాల గ్రామంలో వచ్చే నెల 5వ తేదీన మంగళవారం నిర్వహించనున్న హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ, హిందూ బంధువుల అభీష్టం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్ తెలిపారు.ఆదివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమ కమిటీని ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా బద్దం మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బయ్యని అంజి, కోశాధికారిగా చౌడారపు సంతోష్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా మహిళా ప్రతినిధులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు, ప్రతినిధులతో కలిపి మరో 25 మందితో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళామూర్తులు, హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వార్డు సభ్యుడు నేతుల రాజేందర్, విడిసి ఉపాధ్యక్షుడు ఓరుగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ముస్తాబాద్‌లో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్
ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఉత్సాహంగా సాగాయి.ఉత్సవాల సందర్భంగా వాసవి మాత ఉత్సవమూర్తిని పురవీధులలో ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భక్తులు భజనలు, మంగళ వాద్యాలతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసి, సామూహికంగా ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్ మాట్లాడుతూ, వాసవి మాత జయంతి ఉత్సవాలు సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో వైశ్యుల పాత్ర ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు పప్పుల శ్రీకాంత్, కూర బిక్షపతి, గందె చంద్రం, గందె రమేష్, బండారి సత్తయ్య, ఉప్పల చంద్రం, నార్ల శ్రీనివాస్, బొందుగుల శ్రీనివాస్, కూర నగేష్, మురికి వెంకటేశం, రాజూరి పెంటయ్య, కాసనగట్టు అంజయ్య, గందె రవి, గంప సుధాకర్, మేడిశెట్టి సోమరాజు, పడమటింటి శంకరయ్య, నార్ల సతీష్, ఉప్పల అనిల్, కోటగిరి సతీష్, బండారి రమేష్, బొందుగుల రాజు, దొంతుల శ్రీనివాస్,దొంతుల దినేష్,నందు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆర్యవైశ్య మహిళలు, యువజన సభ్యులు, వైశ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

## ఇల్లంతకుంటలో వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇల్లంతకుంటలోని అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ నిత్యాన్న సత్రంలో అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇల్లంతకుంట నిత్యాన్న సత్రం ఆవరణలో శ్రీ వాసవి మాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయికల్, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):
రాయికల్ మండలంలోని భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గుర్రం భావన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని త్వరితగతిన, పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సీఈవో రవితేజ, ఉపసర్పంచ్ మూగల సంజీవ చారి, మంత్రి కొమురయ్య, ముత్యం రెడ్డి, రైతులు రాజేందర్ రెడ్డి, రాజారెడ్డి, చిట్టి తదితరులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 27.04. 2026

## ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్**



రాయికల్, ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర):

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియను జనాభా లెక్కల అనంతరం జూలై నెలలో ఎలాంటి జాప్యం లేకుండా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారా విద్యా వ్యవస్థలో మరింత ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టును మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి పీఆర్‌సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మే 5న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరాహార దీక్షలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించిన కటకం రమేష్, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీఆర్‌టీఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, టీఆర్‌టీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## దొరికిన ఫోన్ పోలీసులకు అప్పగింత



ముత్తారం,ఏప్రిల్ 26(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన మల్యాల వెంకట్రాజం నిజాయితీ చాటుకున్నారు. మల్యాల వెంకట్రాజం గోదావరిఖని వెళ్లి ముత్తారం వస్తుండగా గోదావరిఖనిలోని గంగానగర్‌లో ఫోన్ దొరికింది.సుమారు రూ.20వేల విలువ గల ఈ ఫోన్ ను మానవతా దృక్పథంతో ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్‌కు వెంకట్రాజం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రవికుమార్ వెంకట్రాజంను అభినందించారు

## శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం నూతన కమిటీ బాధ్యతల స్వీకారం



కమన్‌పూర్ ఏప్రిల్-26(విజన్ ఆంధ్ర)

కమన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకార మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ సర్వాంగ సుందరీకరణతో పాటు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు పాలకవర్గం సమిష్టిగా, నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.దేవస్థానం మరింత అభివృద్ధి చెంది మంథని ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ. 22.12 లక్షల నిధులదుర్వినియోగంలో ...

# అధికారుల చేతివాటం

**మొదటిపేజీ తరువాయి**




అధికారులు "అడిషనల్ కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకే పనులు చేపట్టాం" అంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులకు లిఖితపూర్వక ఉత్తర్వులు తప్పనిసరి కాగా, మౌఖిక ఆదేశాల పేరుతో బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**పట్టించుకోని ప్రస్తుత మున్సిపల్ డీఈ..**

ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ, ప్రస్తుత మున్సిపల్ డీఈ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమాలు బయటపడకుండా ఫైళ్లను మూసివేయాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాధనం దుర్వినియోగంపై విచారణ జరిపించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**పాత్రికేయులకు సమాధానం చెప్పకుండా దాటవేత...**

ఈ వ్యవహారంపై పాత్రికేయులు ప్రశ్నించినా సంబంధిత అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని సమాచారం. పారదర్శకతకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, మీడియా ప్రశ్నలకు స్పందించకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్...**

ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ నిధులు తిరిగి రాబట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు




# ప్రజాసేవ కోసమే రాజకీయ ఆరంగ్రేటం

**మొదటిపేజీ తరువాయి**

**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**విజన్ ఆంధ్ర మానకొండూరు**

వృత్తిరీత్యా వైద్యుడిని అయినప్పటికీ ఎక్కువమందికి కేవలందించాలనే తలంపుతోనే రాజకీయ ప్రవేశం చేశానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం హనుమకొండ లోని కాకతీయ వైద్య కళాశాల 1984 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం తర్వాత పాత మిత్రులను కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని కల్పించిన సమ్మేళనం నిర్వాహకులను ఆయన అభినందించారు.దశాబ్దాల వారసత్వం కలిగిన విశ్వసనీయ సంస్థగా కాకతీయ మెడికల్ కాలేజ్ కి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇది ఒక విద్యాసంస్థ మాత్రమే కాదను, ఆరోగ్య సంరక్షణ, శిక్షణ, పరిశోధనలలో కేఎంసికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రులతో అనుబంధం కలిగి ఉండటం వల్ల, ఈ కళాశాల పటిష్టమైన క్లినికల్ అనుభవాన్ని అందిస్తుంది, అందువల్ల నీట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ఇది ఒక అగ్రశ్రేణి ఎంపికగా నిలుస్తుందన్నారు. ఈ మెడికల్ కాలేజీలో చదివిన ఎంతోమంది వైద్య విద్యార్థులు వైద్య రంగంలో రాణిస్తూ జాతీయ, పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. తాను కూడా వైద్యుడుగా స్థిరపడ్డానని, ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సహజంగా తనలో ఉన్న సేవా భావం దృష్ట్యా ప్రజలకు విస్తారంగా సేవలు అందించే అవకాశం రాజకీయ రంగం ద్వారా కలుగుతుందని విశ్వసించడం వల్లనే తాను రాజకీయ రంగంలోకి అడుగు పెట్టానని, తాను చేసిన సేవలను దృష్టిలో పెట్టుకున్న మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ప్రజల ఆశలు, ఆశయాల అనుగుణంగా పనులు చేస్తున్నట్టు అని చెప్పారు. తాను కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థి నైనందుకు గర్వపడుతున్నానని డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. అనంతరం పాత మిత్రులను కలుసుకొని కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ లను ఘనంగా సన్మానించారు.

# వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి

**-అహింస, ధర్మం, త్యాగానికి ప్రతీకగా వాసవి మాత ఆరాధన**

జగిత్యాల , ఏప్రిల్26,(విజన్ ఆంధ్ర )

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణం లో ఆర్య వైశ్య సంఘం ఆద్వర్యం లో జయంతి వేడుకల్లో పాల్గొని పోచమ్మ ఆలయం నుండి వాసవి మాత ఆలయానికి వాసవి కన్యకా పరమేశ్వరి మాతని పల్లకిలో తీసుకొచ్చే కార్యక్రమంలో పాల్గొని పల్లకి మోసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రోత్సవంగా ప్రకటించిన శ్రీ వాసవి మాత జయంతిని జగిత్యాల పట్టణములో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు వైశాఖ శుక్ల పక్ష దశమి సందర్భంగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ పవిత్ర దినం ఈ ఏడాది2026 ఏప్రిల్ 26 ఆదివారం రోజున వచ్చింది .ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాత ఆశీర్వాదాలు పొందారు. జిల్లా కేంద్రం వైశ్య భవన్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొనిఉదయం పల్లకి సేవ, 108 మంది చేత సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, వాసవి మాత జీవిత చరిత్ర పారాయణం చేశారు.తదుపరి అమ్మవారికి పుష్పాలంకరణ, హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నదానం చేశారు.వాసవి మాత జయంతి కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా, అహింస, నీతి, త్యాగం వంటి విలువలను సమాజంలో విస్తరించేసందేశదాయక దినంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఈ పండుగకు మరింత గౌరవం పెరిగి, గ్రామస్థాయి



నుండి నగర స్థాయి వరకు ప్రజలందరూ ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.ఈ విధంగా ఆదివారం రోజునజరుపుకుంటున్న వాసవి మాత జయంతి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్నిప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత మరియు సద్భావనను పెంపొందించే మహత్తర సందర్భంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షుడు ఊటూరి నవీన్,ప్రధాన కార్యదర్శి బోడ్ల జగదీష్,కోశాధికారి శ్రీనివాస్ ఆలయ చైర్మెన్ అర్వపెల్లి రాజేందర్, ఏ యం సి డైరెక్టర్ రమేష్,అరవింద్,సంతోష్,సునీల్, వైశ్య సంఘం సభ్యులు,వాసవి మాత భక్తులుతదితరులు పాల్గొన్నారు

---

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గృహప్రవేశాలు

**- ముస్తాబాద్, చీకోడ్ గ్రామాల్లో ఘనంగా నిర్వహణ**

విజన్ ఆంధ్ర ముస్తాబాద్

ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్ మరియు చీకోడ్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద నిర్మించిన గృహాలకు గృహప్రవేశ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎనగందుల శ్రీహిత–శ్రీకాంత్ దంపతులు, సుంచు శ్రీదేవి–ఇశ్వర్ దంపతులు తమ కొత్త ఇండ్లలో గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, చీకోడ్ సర్పంచ్ బొమ్మేనా ఆంజనేయులు హాజరయ్యారు. అలాగే మండల ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ రంజిత్ కుమార్, గ్రామ శాఖ నాయకులు కొప్పు రమేష్, సీనియర్



కాంగ్రెస్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కరెడ్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణా రెడ్డి, బద్దిపడిగా అనిల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంత గృహం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి పథకాల ద్వారా ప్రజల జీవన స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీూఖ×, యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# కుల భేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యం

**- శ్రీ విశ్వతా నందగిరి స్వామీ...**

రుద్రంగి,ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో హిందూ సమ్మేళనన్ని ఆదివారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమ్మేళనం సందర్భంగా వేద మంత్రాల నాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజ శ్రీ విశ్వతా నందగిరి స్వామీజీ పాల్గొని మాట్లాడుతూ హిందూ ఐక్యతను బలోపేతం చేయడం, యువతలో సంస్కారాలను పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. సమ్మేళనానికి వచ్చిన ప్రముఖులు భారతీయ సంస్కృతి పరిరక్షణ పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి నారాయణ, మాజీ జెడ్పిసి గట్ల మీనయ్య, నాయకులు నంద్యాడపు వెంకటేష్, కర్ణవత్తుల వేణు, పడాల




గణేష్, బోయిని రాజు, మంచే సత్యనదం, మంచే వసంత్, పడాల నరేష్, పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

---

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్..

వీణవంక: ఏప్రిల్ 26, విజన్ ఆంధ్ర



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి దశలో లబ్ధిదారులు తమ స్వంతింటి కల నెరవేర్చుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వారికి ఆర్థిక భరోసా కల్పించిందని ఇందిరమ్మ ఇంటి ద్వారా పేదవాడి సొంతింటి కల నెరవేర్చామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున వీణవంక మండల పరిధిలోని కనపర్తి,ఘన్ముక్ల,నరసింహులపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసాతో పాటు,వారికి మేమున్నాం అనే ధైర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకం



ముత్తారం,ఏప్రిల్ – 26(విజన్ ఆంధ్ర)

ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆర్ ఐ రాజబాబు చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ఐ రాజబాబు మాట్లాడుతూ వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం,సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు.మహానీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

## స్వీయ గణనపై అవగాహన కార్యక్రమం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్



దేశవ్యాప్తంగా నిర్వ హించ నున్న జనాభా లెక్కలు 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఆదివారం రోజున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య నివాసం వద్ద తాసిల్దార్ ఎంఏ పారూక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం ఏ పారూక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు కొనసాగనున్న స్వీయ గణన ప్రక్రియలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన సైట్ ద్వారా ఇంటి వద్ద నుంచే సులభంగా స్వీయ గణన చేసుకునే సౌకర్యం ఉందని తెలిపారు.మొదట వెబ్సైట్లో లాగిన్ అయి, మొబైల్ నంబర్ ద్వారా ాూ నమోదు చేసి ఎవతీఅటఎ ఢ ాతీశీఎవవఎ క్లిక్ చేయాలని, అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, విద్య, ఉపాధి వంటి సమాచారం నమోదు చేయాలని వివరించారు. మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసిన తర్వాత ాతీవజఅవష చూసి ాబఎఎత్ చేయాలని సూచించారు.వివరాలు సమర్పించిన తరువాత ప్రత్యేకమైన ాజు ×ఐ లభిస్తుందని, భవిష్యత్తులో గణనాధికారులకు చూపించేందుకు ఈ ఐడీని భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి కీలకమైనవని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ పెద్దిగారి శ్రీనివాస్, తాసిల్దార్ సిబ్బంది,గ్రామస్థులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం, 27.04. 2026

# కొత్తపల్లిలో గ్రామ ప్రవేశ ద్వారం ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ




పాలకుర్తి ఏప్రిల్-26(విజన్ ఆంధ్ర)

పాలకుర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ ప్రవేశ ద్వారం (ఆర్చ్)ను ఆదివారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి గ్రామ ప్రవేశ ద్వారాలు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామ సౌందర్యవృద్ధికి తోడ్పడటంతో పాటు, స్థానిక ప్రజల్లో గర్వభావాన్ని పెంపొందించేలా ఈ ఆర్చ్ ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి కోసం తాను నిరంతరం శ్రమిస్తున్నానని, ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఎంపీ స్పష్టం చేశారు.స్వంత నిధులతో గ్రామ ప్రవేశ ద్వారం నిర్మించిన రామ్ అఖిల్‌ను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యాంకర్ రవి,ఇతర ప్రముఖులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు దేశ రక్షణకు పునాది

**సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**



విజన్ ఆంధ్ర : చిగురుమామిడి

హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు దేశ రక్షణకు పునాదిలాంటిదనీ ఆర్ఎస్ఎస్ జిల్లా సహాకర్యవాహ వుచ్చిడి పద్మారెడ్డి అన్నారు తిమ్మాపూర్ ఖండ ఇందుర్తి ఉపమండలం హరిహర హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఇందుర్తి లో హిందూ సమ్మేళనం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా పద్మారెడ్డి హాజరై హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు అత్యంత అవశ్యకమన్నారు. కుల,ప్రాంతీయ విభేదాలను విస్మరించి హిందువులందరు ఒకే కుటుంబంగా భావించి హిందూ ధర్మం, ఆధ్యాత్మిక విలువలను, సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా హిందూ ఐక్యత సాధ్యమవుందన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు అయిందని ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం, మాతృభూమి సేవ కోసం, హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందని అన్నారు. వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత,మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావలి వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు. జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముఖ్ తిపర్తి రమాదేవి ,చిదానంద స్వామీజీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు దేశభక్తి ,జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు.విదేశి ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూవుల ఐక్యత అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి బాధ్యులతో పాటు వివిధ గ్రామాల హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)



వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## స్వీయ గణనపై అవగాహన

విజన్ ఆంధ్ర ముస్తాబాద్

జనాభా లెక్కలు 2027లో భాగంగా స్వీయ గణన (రావశ్రీట జుఅబఎవతీఫ్ఆశీఅ) ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య నివాసంలో తాసిల్దార్ ఎంఏ పారూక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ ఎంఏ పారూక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొని వివరాలు నమోదు చేయాలని సూచించారు.ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుంచే సులభంగా గణన పూర్తి చేయవచ్చుని తెలిపారు.జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పెద్దిగారి శ్రీనివాస్, తాసిల్దార్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



విజన్ ఆంధ్ర జమ్మికుంట ( ఏప్రిల్ 26)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక హోమంలో పాల్గొని అమ్మవారికి పట్టు చీరలు సమర్పించినారు అమ్మవారి జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆర్యవైశ్య కుల దేవత ఆరాధ్య దైవం అని తెలిపారు అమ్మవారి ఆశయాలకు జమ్మికుంట పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారి ఆశయ సాధనలో వారి సేవలో కృపా పాత్రలే ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బచ్చు మాధవి శివశంకర్, చందరాజు స్వామి శెట్టి అఖిలాండం మరియు ఆర్యవైశ్య సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు

## వాసవి మాత జయంతి వేడుకలు...

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-26(విజన్ ఆంధ్ర)



యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం, సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.మహానీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి ఆశయాలు ప్రజల్లో వ్యాప్తి చెందుతాయని, యువత వారు వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.